# శ్రీ మదాంధ్ర నాయక శతకము

13309

# Andhra Nayaka
# - - Satakam.

214
4-06

BY

*Kasula Purushottama Kavi.*

THE MANJUVANI PRESS, ELLORE.

1906.

All rights reserved. Price 4 [illegible].

[illegible] BY N. CHALAPATIRAU.

శ్రీరస్తు

శ్రీవిష్ణుభక్తాగ్రేసరుండగు

# కాసుల పురుషోత్తమకవిచే

రచియింపఁబడిన

# శ్రీమదాంధ్రనాయక శతకము

లేఖక ప్రమాదజనితాశుద్ధయతిగణప్రాస

దోషరాహిత్యంబుగఁ

బరిష్కరింపఁబడియె

---

ఏలూరు

మంజువాణీ ముద్రాక్షరశాల

---

1906

వెల 4 అణాలు.

శ్రీరస్తు

# ఆంధ్రనాయక శతకము

" చిత్రచిత్రప్రభావ దాక్షిణ్యభావ
హతవిమతజీవ శ్రీకాకుళాంధ్ర దేవ."

సీ. శ్రీమ దనంతలక్ష్మీయుతోరస్స్థల
చతురాననాండ పూరితపిచండ
దరచక్రఖడ్గగదాశరాసనహస్త
నిఖిలవేదాంత వర్ణితచరిత్ర
సకలపావననదీజనకపాదాంభోజ
రమణీయఖగకులోత్తమతురంగ
మణిసౌధవత్ఫణామండలోరగతల్ప
వరకల్పకోద్యానవనవిహార
గీ. భానుసితభాను నేత్ర సౌభాగ్యగాత్ర
యోగిహృద్ధ్యేయ భువనైకభాగధేయ
చిత్రచిత్రప్రభావ దాక్షిణ్యభావ
హతవిమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ.

సీ. వైజయంతీదామ వర్ణితసుత్రామ
శోభననామలోకాభిరామ
కువలయశ్యామ వికుంఠపట్టణధామ
శ్రుతిహితనామ దైవతలలామ.
కృతదైత్యసంగ్రామ గీతార్థపరిణామ
యదుకులాంబుధిసోమ రఘువిరామ

సంగరజితభౌమ రంగద్గుణస్తోమ
త్రిభువనక్షేమ వర్ధిష్ణుకామ
గీ. దాసులముగామ నీపేరుఁ దలఁచుకోమ
కోసరితిమిప్రేమ కోరినకోర్కెలీమ. చిత్ర. 2

సీ. మానుషహార్యక్షు మార్తాండసోమాక్షు
త్రిభువనాధ్యక్షు కౌంతేయపక్షు
మదనకోటివిలాస మంజులదరహాస
శ్రీహృన్నివాస కౌశేయవాస
శార్ఙ్గకోదండ ప్రచండభృతాజాండ
వినుతవేదండ రవిప్రచండ
దీనశరణ్య విద్విట్ఛ్చేదనైపుణ్య
భక్తానుగణ్య దిక్ప్రభువరేణ్య
గీ. సిద్ధసంకల్ప యవికల్ప శేషతల్ప
నిష్కళంక నిరాతంక నిరుపమాంక. చిత్ర. 3

సీ. గోవింద ముచికుంద సేవితపాదార
వింద నిత్యానంద విశ్వతుంద
శ్రీమంత విజయలక్ష్మీకాంత నిర్మల
స్వాంత భక్తోద్యానవనవసంత
యఘనాశ కోటిసూర్యప్రకాశ పరేశ
విజితాశ సన్మనోంబుజనివేశ
సద్గుణగేహ వాసవనీలసమదేహ
బంధురోత్సాహ సుపర్ణవాహ
గీ. పండితస్తోత్రచారిత్ర పద్మనేత్ర

మధురమంజులభాష సమస్తపోష. చిత్ర. 4

సీ. శ్రీకాకుళము భక్తలోకచింతామణి
శ్రీకాకుళము సుకృతాకరంబు
శ్రీకాకుళము ధరాలోక వైకుంఠంబు
శ్రీకాకుళము మర్త్యసేవితంబు
శ్రీకాళము వేద సిద్ధాంతమహిమంబు
శ్రీకాకుళముహాత వ్యాకులంబు
శ్రీకాకుళముమహా క్షేత్రావతంసంబు
శ్రీకాకుళముసర్వ సిద్ధికరము
గీ. తెలియ శ్రీకాకుళంబునీ దివ్యదేశ
మాంధ్రనాయకనీవె శ్రీ హరివినిజము. చిత్ర. 5

సీ. ఇంద్రనీలచ్ఛాయ లీనునెమ్మేనిపైఁ
గనకాంబరప్రభ గ్రందుకొనఁగఁ
బర్వసుధాంశు శోభాసముజ్జ్వలవక్త్ర
మునసూర్ధ్వపుండ్రము ముద్దుగుల్క
నెగుభుజంబులఁ జగద్ధగితాంగదద్యుతుల్
మూర్ధరత్నకిరీట మునఁజరింప
వర్ణితోరస్థలి వైజయంతికకౌస్తు
భాంతరశ్రీదేవి యందమమర
గీ. రమ్యదర్శనమిమ్ము ఘోరములఁజిమ్ము
మభయమిమ్ముభవత్తత్త్వ మానతిమ్ము. చిత్ర.

సీ. కలిగినప్పుడెకన్న తలిదండ్రులెన్న నే
నిసువునాటాడంగ నేర్చుజగతి

బయలిజగంబులంబకు నిజోదరమునం
దేబిడ్డ మాపించె నిద్ధరిత్రిఁ
గొడలపైముద్దుగా నిడుకొన్న జననికే
పసిపిల్లకొండంత బరువుదోఁచెఁ
దల్లిచెంగటనుండి యిల్లిల్లుఁజొచ్చియే
కుఱ్ఱఁడింతులబల్మిఁ గూడనేర్చె
గీ. నాబుడుతవీవెరాయబ్బ యబ్బురంపు
కతలమారివినీవెఱుంగనిపిగలవె. చిత్ర. 7

సీ. వరమిచ్చినట్టిశంకరునికెగ్గదలంచు
భస్మాసురుని పేరుఁబాపినావు
తనయిల్లుఁగాచునుగ్రునిపోరుటకుఁబిల్చి
బాణుచేతులు తెగబఱికినావు
తొలుమిన్కులజాని ద్రుచ్చిలిగొన్న సోమకుఁ
జంపివిద్యలుధాతకంపినావు
బలిమిదైత్యులుసుధా కలశముల్గొనవారి
వంచించిసురలకుఁబంచినావు
గీ. నిఖిలదైవతకార్యముల్ నిర్వహించు
నీకు నిజకార్యము భరంబె నిర్వహింప. చిత్ర. 8

సీ. అచట లేవని కదా యరచేతఁ జఱచెఁ గ్రు
ద్ధతసభాస్తంభంబు దానవేంద్రుఁ
డచట లేవనికదా యస్త్రరాజం బేసె
గురుసుతుం డుత్తరోదరము నందు

నచట లేవని కదా యతిలోపి నని చెఁ బాం
డవు లున్న వనికిఁ గౌరవకులేంద్రుఁ
డచట లేవనికదా యాత్మీయసభను ద్రౌ
పదివల్వ లూడ్చె సర్వజ్ఞ్వజుండు
గీ లేక యచ్చోటులను గల్గలేదె ముందు
కలవు కేవల మిచ్చోటఁ గల్గు టరుదె. చి. 9

సీ. అంచితాఖండదీపారాధనలచేత
దీపించు నెప్పుడు దేవళంబు
అగరుసాంబ్రాణిధూపార్పణంబులచేత
భవనంబదెప్పుడుఁ బరిమళించు
నతినృత్యగీత వాద్యస్వనంబులచేత
నెప్పుడుఁ గోవెల నెసక మెసఁగు
నఖిలోపచార సమర్పణంబులచేత
మెఱయు నెప్పుడుఁ దిరుమేనుకళల
గీ. నిపుడొకింతుక లోభిత్వ మెనసినట్లు
దోఁచుచున్నాఁడ విట్టి యద్భుతము గలదె. చిత్ర. 10

సీ. భక్తిఁ జేసిన శిలాప్రతిమమాత్రమె కాని
హరియిందుఁ గలుగునా యనెడువారు
స్వామి యిందుండిన సత్యంబుఁ జూపక
యుండునే యని పల్కుచుండువారు
బుద్ధావతారంబుఁ బూనినాఁడఖిలంబుఁ
గని కననట్లుండు ననెడువారు
దేవతామహిమంబు దెలియునోయేమేమి

నడుమ నున్నదో యని నుడువువారు

గీ. నీకు నిత్యోపచారముల్ లేకయున్న
లోకు లిట్లాడుకొందురు పరాకిదేమి. చిత్ర. 11

సీ. ధర నూటయెనిమిది తిరుపతులందు శ్రీ
కాకుళం బరయఁ బ్రఖ్యాతమేని
ఆంధ్రనాయకుఁడవం చఖిలదేశంబుల
నిన్ను గీర్తించుటే నిజమయేని
వైఖానసోక్తికి వంచనరాకుండ
నెరులుచూపినమాట నిజమయేని
వైకుంఠుఁడవు స్వయంవ్యక్తిగా నర్చావ
తార మొందినమాట తథ్యమేని

గీ. వివిధపూజోత్సవములునిర్విఘ్నములుగఁ
జేసికొనకున్న నీకుఁ బ్రసిద్ధిగలదె. చిత్ర. 12

సీ. మానితంబుగ గరుత్మధ్వజారోహణం
బెప్పుడో నర్తునో సెప్పుమయ్య
గరిమతో నీ తిరుకళ్యాణ సంభ్రమం
బెప్పుడెప్పుడో వేగఁ జెప్పుమయ్య
రమతో మహోన్నతరథ మెక్కి తిరువీధు
లెప్పు డేతెంతువో చెప్పుమయ్య
ధరణిసభ్యాగత దాసప్రజాబృంద
మెప్పుడు బలియునో చెప్పుమయ్య

గీ. వత్సరోత్సవ వీక్షణవాంఛజనుల

కెప్పుడు ఫలియించునో యానతీఁగదయ్య. చిత్ర. 18

సీ. తగునట్లుతిరుమేను తానామతింపుచు
మిన్నపీతాంబరం బున్నదనుచుఁ
గమలతోఁబుట్టిన కౌస్తుభం బదిపోవఁ
దక్కె సొమ్మది నీకు తక్కెననుచు
లలితరత్నద్యుతి మొలచినట్లు కిరీట
ము త్తమాంగముఁ బాయ కున్నదనుచు
మండితమాణిక్య కుండలంబులు కర్ణ
యుగళితోఁ బుట్టిన ట్లున్నవనుచు

గీ. నిందుకున్నావు గడియింగ నేరుపరివె
ప్రావలువ బ్రారువాణముల్ బ్రాతియేమి. చిత్ర. 14

సీ. వంచనగాదె దివ్యక్షేత్రపతులలో
మంత్రాగ్రకృత్యము ల్మానియున్న
నపకీర్తిగాదె లోకాలోకములయందు
వత్సరోత్సవములు వదలియున్న
నగుబాటుగాదె యన్యమతస్థజనులలో
నిజదాసకోటి మన్నింపకున్నఁ
బరిపాటిగాదె యల్పజ్ఞానమతులలో
దేవతామహిమంబుఁ దెలుపకున్న

గీ. నేటిదా నీప్రతిష్ఠ వర్ణించిచూడఁ
బాడిదప్పిన బలునింద పాలుగావె. చిత్ర.

సీ. తిరునాళ్ళతటివచ్చెఁ బరిపరివిధముల

నెలమిసామగ్రిఁ జేయింప వేమి
సేవకు లందందు సేవింపభావింప
దిరువీధులరథంబుఁ ద్రిప్పవేమి
వృజినమెల్లఁ దొలంగు నిజమంచుఁ బ్రజలెంచు
పరమప్రసాదంబుఁ బంచవేమి
దివ్యదేశంబిది తీర్థంబు సార్థంబు
చక్రతీర్థముకృప సలుపవేమి
గీ. హాతము గావించి నీయన్వయంబు లెత్తి
కీర్తి నిందఁగ వర్ణించి తెలిపరతు. చిత్ర. 16

సీ. చెల్లింపఁ దగునె వ్రేపల్లెలోఁ గల వెట్టి
గొల్లయిల్లాండ్రను గొల్లగొనఁగ
మెక్కంగఁ దగునె మున్నొక్కిండ్లలో నుట్ల
కెక్కి పాల్వెన్నలు డొక్కనిండ
ముచ్చిలఁ దగునె మున్ముచ్చి జలకమాడు
మచ్చెకంటులకోక లిచ్చకముగ
మ్రొక్కంగఁ దగునె ముందొక్క పువ్వునకుఁ దాఁ
గక్కసించిన యాలి కక్కజముగ
గీ. నిట్టి నగుబాటుపనుల నీ వెన్ని కలుగఁ
జేసినాఁడవు మంచిప్రసిద్ధుఁడవె. చిత్ర. 17

సీ. అబ్బకోఁ గలవె కాయక్లేశ మొనరించు
దేవాసురు లటుండ దివ్యరమను
దోచుకోఁ గలవొ చేసాచి లోకములాచి
బలిమహోదారవైభవము లెల్ల

రాఁ దీయఁ గలవు సత్రాజిత్తుఁ డీకున్న
మణిశమంతక మొక మమతఁ గొల్పి
నాటించఁ గలవు సన్నకసన్న నెవనంబు
పెట్టు బ్రామాన్పకలించి పెరటిలోనఁ
గీ. దెచ్చుకొనవేమి వస్త్రాన్నదీపధూప
గంధతాంబూలముల కైన గడన దెలసె. చిత్ర. 18

సీ. తలను బించెపుదండ ధరియించవలెఁ గాని
మణికిరీటముఁ బెట్ట మనుజపతివె
గళమున వనమాలికలు పూనవలెఁగాని
హారము ల్వేయ దేశాధిపతివె
కరమున మురళి చక్కఁగఁ బూనవలెఁ గాని
శాతాసిఁ బూనంగ క్షత్రియుఁడవె
తనువు గోక్షీరవాసన గుప్పవలెఁ గాని
చందనం బలఁద రాజవె తలంప
గీ. నెల్లలోక మెఱింగిన గొల్లవాఁడ
వేదికుల మింత రాజస మేమి నీకు. చిత్ర. 19

సీ. కన్నవాగల మున్ను గారాగృహంబున
విడిచి పారితివి నీ కడిమి యేమి
పగవాఁడు పురిటిలోఁబట్టి నెత్తుకపోవఁ
దమకించుచున్న నీధైర్య మేమి
ముద్దుమన్మని గోప్యముగ నొండు బంధింపఁ
దెలియనట్లున్న నీ తెగువ యేమి
వైరిధాటికి నోడి వనధిమధ్యము నందు

నిలు గట్టుకొన్న నీబలిమి యేమి

గీ. విఱిగి తిరి గెన్నఁడెన్నఁడో తఱి యెఱింగి
యొరుల నడఁచితి వది యేమిభగము నీకు. చి 20

సీ. ఖిల్లాంగనాదంతపీడితఫలభుక్తి
హేయంబు గోఁచలే దింత నీకు
సంక్రందనాత్మజస్యందనసారథ్య
మెరుసుగాఁ దోఁచలే దింత నీకు
గోపాలకానేకగోవత్సపాలనం
బెగ్గుగాఁ దోఁచలే దింత నీకు
వ్రజబాలికాముక్తవస్త్రాపహరణము
హీనమై తోఁచలే దింత నీకు

గీ. నుచ్చనీచంబు లెఱుఁగక యిచ్చఁజేయు
చేష్టలివి భక్తహితమతిఁ జేసితంత్రము. చిత్ర. 21

సీ. విమతభూపతు లెట్లు విముఖులై పాఱిరో
రాజపేతం బెక్కరాని నీకు
కుంభినీధవు లెట్లు కూఁతుండ్ర నిచ్చిరో
కులమొల్లకయె నీకు గోపకునకు
సుందరీమణు లెట్లు చూచి మోహించిరో
కప్పగు మైఁచాయ గలుగు నీకు
దాసజనం బెట్లు దాస్యంబు సలిపిరో
తిరియువానిని మాఱుతిరియు నీకు

గీ. మమత నీలీల లటు జూచి భ్రమసిరేమొ

తగుదువే యిట్టి ఘనతకు దంభరూప. చిత్ర. 22

సీ. విక్రమాక్రమితభూచక్రుఁ డౌ హేమాక్షు
 పొంగణంచుటలు కోణంగితనము
కరగతామృతకుంభగర్వితాసురకోటిఁ
 దూలఁగొట్టుటలు గయ్యాళితనము
కుచపూర్ణవిషదుగ్ధకుటిలయౌ పూతన
 పేగుమాయించుట పిల్లతనము
కంసపురీద్వారగమనావరోధియౌ
 మదకరినీడ్చుట మసురతనము

గీ. వడిగలతనంబులాయివి గడినయేమి
కొద్దిపనులివి నీకిది పెద్దతనమె. చిత్ర. 23

సీ. కెరలి కంసుఁడునిన్ను నరుకఁ గాచినవాని
 బారిసోదరిఁ ద్రోచి పాఱినావు
సరిపోర నరకు నొంపఁగలేక చేతివి
 ల్లాలిచేనిడి దండ నలరినావు
తెగడి బంధువులాజిఁ దిట్టికొట్టఁగ నోర్చి
 వైదర్భిఁ జేపట్టి వచ్చినావు
దర్పకోద్ధతికెంతొ తత్తరపడి నిజ
 స్త్రీపదాబ్జములఁ జే మోపినావు

గీ. నీపరాక్రమ మిట్టిది నిఖిలజగము
లాజ్ఞమీఱక నిల్చుట యద్భుతంబు. చిత్ర. 24

సీ. వ్రేపల్లెలో గొల్లవెలఁదులు గొట్టరా
 దొడిదొడి యిల్లిల్లుఁదూఱలేదొ

రాసకేళికయందు రమణు లారయెందరో
చుట్టిపట్టిన (బాలఁజూడలేదొ
పదియాఱువేల భూపకుమారికలు తేరి
పాఱఁజూచిన మతి బ్రమయలేదొ
ప్రణయవాదంబున భార్యలారయెనమండ్రుఁ
గసరివేసినఁ గూర్మిఁ గొసరలేదొ
గీ. తలిరుబోఁడుల యెదుటఁ దత్తరము గలుగ
నీవు పరరాజముఖమున నిలువఁ గలవె చిత్ర. 25

సీ. ఆలు నిర్వాహకురాలు భూదేవియై
యఖిలభారకుఁ డను సాఖ్యఁదెచ్చె
నిష్టసంపన్నురా లిందిర భార్యయై
కామితార్థదుఁ డన్న ఘనతఁ దెచ్చెఁ
గమలగర్భుఁడు సృష్టికర్త తనూజుఁడై
బహుకుటుంబకుఁ డన్న బలిమిఁ దెచ్చెఁ
గలుషవిధ్వంసిని గంగ కుమారియై
పతితపావనుఁ డన్న ప్రతిభఁదెచ్చె
గీ. నాండ్రు బిడ్డలుదెచ్చు ప్రఖ్యాతిగాని
మొదటినుండియు నీవు దామోదరుఁడవె. చిత్ర 26

సీ. కడలిరాయని ముద్దు కన్నియఁ బెండ్లాడి
యాచఁగా నిల్లట ముందుటేమి
సహజ మొక్కర్తెను షండపాండవునకుఁ
బెండ్లిఁ జేసితి వీవు పెద్దవేమి

చిరరతిప్రౌఢను జిన్నబిడ్డని కీవు
    గూర్చితి వారిలి గూడు నేమి
యుగములనాటి పెన్నగువను ముసలన్న
    కౌఁగిఁ జేసితివి తగుం దగు మఱేమి
గీ. తెలియ నవ్యక్తుఁడవు గావు తెలిసికొన్న
నిట్టివాఁడని తెలియలే దెవ్వరికిని. చిత్ర. 27

సీ. నీజ్యేష్ఠపుత్త్రుఁ డెన్నికకురాని యశాశ్వ
    తపుఁ బనుల్సేయుఁ సంతతము జగతి
వేరొక ముద్దుకుమారుఁ డందఱిమోహ
    లతల స్త్రీపురుషుల లంకెఁబెట్టు
నీతలోదరి లోకమాత పక్షాపక్ష
    దృష్టిఁ జంచలవృత్తిఁ దిరుగుచుండు
నీవనన్యకృతాదినిబిడమాయావిధా
    నులఁ జేయుదెవ్వరిఁ దోలఁగనీక
గీ. నొకరికంటె గుణాధికు లొకరు మీరు
ఇంతచక్కన దెలిసె మీయుంటివరుస. చిత్ర. 28

సీ. సకలంబు నీవయై యొక మఱ్ఱియాకుపై
    నిచ్చఁ బరుండునా డెంత గలవొ
తన బిడ్డఁడని యశోదాదేవి పొత్తుల
    నిడుక ముద్దాడునా డెంత గలవొ
తక్కులమారత్త దక్కించుకొనఁగ ని
    న్నెత్తుక పెంచునా డెంత గలవొ
భయలేశ మెఱుఁగక బల్పాముపడగపై

గంతులు వైచునా డెంత గలవు
గీ. పరువుగలవాఁడవేమి ప్రాఁబల్కు లందుఁ
దెలియ వరిముక్కుముల్లంత గలవు లేవు. చి. 29

సీ. కల్లరు ల్గాని ప్రేపల్లెవారందఱు
హర్షింప నచట నీయాట సాగె
మధురాపురీవరమనుజు లామోదించి
మన్నింప నచట నీమాట సాగె
ద్వారకాపట్టణధన్యులు నినుఁ గోరి
కొల్వఁగా నచట నీకొల్వు సాగెఁ
గరిపురధర్మజుం డురురాజసభ నిన్ను
భూషింప నచట నీమురువు సాగె
గీ. నెరుకమాలినవారు నీపరువుఁ దలఁతు
రేమి నీపొంకములు సాగునేమి యచట. చిత్ర. 30

సీ. దూడలలోఁ జేరదూడ మేయఁగఁ జూచి
యట్టె పట్టుక చావఁగొట్టవలెనె
పాడవరాఁ వేగ నాబోతుకొమ్ములుబట్టి
విడువక దానిపే రుడుపవలెనె
ముక్కుతోఁ జెనకిన కొక్కెరాయనిఁ బట్టి
వెగవుప్పఁగా మెడ విఱువవలెనె
తిన్నఁబోతని మృగాధమమంచు నెంచక
తొడరి గార్దభమును ద్రుంపవలెనె
గీ. యేమి ఘనకార్యములు చేసి తిద్ధరిత్రి
నెన్నటికి నీవెఱర్చిన పిట్టిపనులె. చిత్ర 31

సీ. కవ్వడి కెంతచక్కఁగఁ బోధచేసిన
నితరహింసాకర్మ మిష్టపఱుప
గాయబారం బెంత రసికత నడపిన
ననికి భారతుల నాయత్తపఱుప
విశ్వరూపం బెంత విమలతఁ జూపిన
నోర్వని కురురాజు నులుకుపఱుప
విలు బట్టనని యెంతో చెలిమిగఁ బలికిన
నవల సుయోధను నాసపఱుప

గీ. ఘోరచంపకచుట్టముల్ పోరనీల్గఁ
జూచుచుంటివి యేనాటిచుట్ట మీవు. చిత్ర. 32

సీ. శ్రీమద్వైకుంఠపురీవరేశుఁడ వయ్యు
గొల్లపల్లెల నుండఁ గోరుటేమి
యక్షీణలక్ష్మీకటాక్షవీక్షుఁడ వయ్యుఁ
ద్రోవలేకింటింటఁ దోఁచనేమి
భూరిచతుర్దశభువనావనుఁడ వయ్యుఁ
గడువేడ్కఁ దొట్టెలఁ గాయనేమి
సన్మునిదేవతాసంభావితుఁడవయ్యు
నాలగాపరులతో నాడనేమి

గీ. గొప్పలో గొప్పవాఁడవు కొలదిలోనఁ
గొలదివాఁడవు నిన్నెట్లు గొలువవచ్చు. చిత్ర. 33

సీ. దుర్యోధనుం డవధ్యుఁడవంచు మానెఁగా
కలుక బంధింపఁగాఁ దలఁప లేదె
గోపాలుఁడవు పూజఁగొందువేరా యని

సభ నిన్నుఁ దిట్టఁడే చైద్యుఁ డెదిరి
నీలాంఛనంబులఁ బోలు చిహ్నలు దాల్చి
తానె నీవనఁడె యద్ధతినిఁ బౌండ్రుఁ
డెవ్వరుఁ బట్టలే రేను బట్టెద నంచు
యవనుండు దరుమఁడే యాహవమున

గీ. నృపులు కొందఱు వెఱచిరే నీకు మున్ను
ప్రాణముల కాసపడ రేని భండనమున. చి. 34

సీ. రాజు లెవ్వరుఁ బత్తి భోజన మిడకున్న
దాసునింట భుజించి తనియలేదొ
బంధువు లెవ్వరు గంధమీకుండిన
ముల్వంకలదిబూయ మురియలేదొ
దొరలెవ్వరును బూలసరము లీకుండినఁ
దెలిసి మాలికుఁ డీగ నలరలేదొ
ప్రభువు లెవ్వరు వస్త్ర బహుమాన మీకున్నఁ
దెచ్చియిచ్చిన చాకి మెచ్చలేదొ

గీ. పాటిసేయంగ నేరాజు బంధుగుఁడవు
మున్నె నీపస దెలిసిన దెన్న నేమి. చి 35

సీ. వాగలి లోకలన్న కునిచ్చి శంఖాది
పంచాయుధము లీవు బట్టినావు
తాటిటెక్కెంబు కోల్తలపెద్ద కెత్తించి
గరుడధ్వజం బీవు గట్టినావు
వెలరాని కఱబోసివలువ జ్యేష్ఠునకిచ్చి
కనకాంబరం బీవు గట్టినావు

మద్య మగ్రజునకు మత్తిలఁ ద్రావించి
జన్ను బాల్ సెరగీవు జాఱ్జినావు

గీ. తగువరివె యన్నదమ్ముల ధర్మమీవె
తీర్పవలెఁగాని మతియొండు తీర్పఁ గలఁడె. చిత్ర. 86

సీ. అప్పనంబులుగొను నఖిల దిగ్దండలే
శ్వరులచే వేంకటాచలనివాసుఁ
డరుదుగా నరువదా ఱవసరంబులు మహా
భోగంబుఁగొను నీలభూధ్రవరుఁడు
పానకంబాలు సాఁబాలు భక్తుల కిచ్చి
యొసఁగును మంగళాద్రీశ్వరుండు
పుట్టకొలంది మైపూఁతఁగాఁ గొను మంచి
గందంబు సింహానగప్రభుండు

గీ. సాటిసాములరీతి నిచ్చోటనీవు
మూర్తిమంతంబుఁ జూపక కీర్తిగలదె. చిత్ర. 87

సీ బొంచ్చెచేఁపకునైన మచ్చరం బున్నది
తాఁబేటికైన సత్త్వంబుగలదు
డీకొన్న నడవిపందికిఁ గల్గు రోసంబు
తెగనోటినరుఁడైనఁ దెగువసేయుఁ
బొట్టివానికినైన దిట్టతనం బుండు
బాపనికైన దర్పంబుగలదు
మంచురాజునకైన శూరత్వ మున్నది
ముసలికినైనఁ జేపుష్టి గలదు

గీ. సిద్ధ మాభీరుఁడవునీవె బుద్ధి నెంచఁ
గలికివై యేమిసేయంగఁ గలవుకాని. చిత్ర. 38

సీ. మును నందగోవత్సములఁ గాయునప్పుడు
ననునయించిరె కంజజాది సురలు
విట చోరచేష్టల వ్రేపల్లెఁ దిరుగనీ
దగుప్రోల నచ్చర లాడినారె
నగరథాశ్వముల సంగరవీథిఁ దోలునాఁ
డెంచి దిక్పతులు భావించినారె
మగధేశు దాడికి మధుర వీడిననాఁడు
దేవర్షులెల్లఁ గీర్తించినారె
గీ. యల్పునిఁగ నెంచినారె లోకైకనాథ
నాథునిఁగ నెంచినారె ముద్ధరణిఁ జెపుమ. చిత్ర. 39

సీ. పూతనాకుచకుంభ పూర్ణవిష స్తన్య
పాయివై బ్రదికిన భాగ్యమేమి
కాళియాశీవిషగ్రసనప్రమాదంబు
గడచి జీవించిన ఘనతయేమి
చాణూరమల్ల దోస్తంభ ఘట్టన కోర్చి
లబ్ధజయుఁడవైన లాభమేమి
సాళ్వరాజామోఘ శక్తిప్రయోగంబు
మరలించుకొనిన సామర్థ్యమేమి
గీ. బడుగుదాసరివలె నన్ను వస్త్రములకుఁ
బరుల కాశించి యిచటనీ పంతమేమి. చిత్ర. 40

సీ. పట్టిగొల్లది గోటఁ గట్ట నోపిననీకు
గోసంబు లేదన్న నీసుగలదె
జారచోరాది చేష్టలఁ బ్రవర్తిల్లు నీ
కపకీర్తి యన్న భయంబు గలదె
భార్యచేఁ దన్నులు బడ్డవానికి నీకు
లజ్జలేదని యన్న లాఘవంబె
కుండంటులేదఁట కొసరి మెక్కిన నీకు
హీనత లెంచిన నూనమగునె

గీ. కోరి దాసులు నిన్నెంత దూరుచున్నఁ
బంతమున్నదె నీకిసుమంతయైన. చిత్ర. 41

సీ. కడు దొంగతనమునఁ గని తల్లి వైచినఁ
దనబిడ్డనిగఁ బెంచె నిను యశోద
జనని గర్భము దించుకొనిన వేఱొకతల్లి
కడుపుఁ జేసికొనంగఁ గలిగెనన్న
తండ్రి వివాహయత్నము సేయ నొల్లక
తగులుక వచ్చె నీధర్మపత్ని
యన్న రారాజుకీనున్న నీసోదరి
యింటికి నోగిరా నంటుకొనియె

గీ. నిట్టి నీసంప్రదాయంబు గుట్టుబెట్టు
రట్టుసేయుదు గనుము నాభట్టుతనము. చిత్ర. 42

సీ. పక్షంబు గల దండ్రు పాండుపుత్త్రులయందు
పాండవుల్ పడినట్టి పాటు లేమి

పూర్వజన్మము నందుఁ బూజించె గజ మంద్రు
గజరాజు పొందిన గాసియేమి
యల కుచేలునకు బాల్యస్నేహితుఁడ వంద్రు
నెట్టిఁ గుచేలుఁడు బడ్డ నెవ్వ లేమి
ప్రహ్లాదుఁ డాజన్మభక్తియుక్తుం డంద్రు
ప్రహ్లాదుఁ డొందిన బాధ లేమి
గీ. యెంత యాలస్యమున వారి నేలినాఁడ
విట్టిదే నీదయారసం బెంచి చూడ. చిత్ర. 43.

సీ. అనఘువకా విప్రసత్రాన్న మెంగిలిఁ జేసి
తీవె ము౯ క్రతుభోక్త నేన యనుచు
సవతితల్లికొమాళ్ళ సమయించి తందఱిఁ
దరుగని రాక్షసాంతకుఁడ ననుచు
బంధువు లన్యోన్యవైరానుహతులుగా
నడచితి భూభారహారి ననుచు
బలిమి నన్యస్త్రీలఁ బట్టితివెందఱి
నస్ఖలద్బ్రహ్మచర్యమతి ననుచు
గీ. లోకమున నడ్డ మెవ్వరు లేకయునికి
హద్దులే కిట్లు నడచితి వళుకుమాలి. చిత్ర. 44

సీ. ఆదియోగ్యంతరంగాలూన బంధంబు
వదలించుకొన నీకు వశముగాదొ
వేదాంతసకృదచుంబితలమంత్రావగ్ణ
నల గుహాలుండి రానలవిగాదొ

నిమిషార్ధనిమిషాదినిత్యవేళా చక్ర
గతి నిరోధించిరాఁ గ్రమముగాదొ
వక్రకంటకపంకవత్క్రూరజనమానః
కాపథంబుఁను గాల్చోపరాదొ

గీ. యేమియాలస్య మిది నీకు నేల సకల
జంతుసంతానరక్షావిచక్షణునకు. చిత్ర. 45

సీ. కఠిన స్తనంబుల ఘట్టించి దట్టించి
జడలచేమోది నున్దొడలనదిమి
పలుగంట్లు చేసిగో రులవాటి దొమ్మిగా,
యువతీ సహస్రంబు లుపరతాది
బంధనంబుల నిన్నుఁ బైకొని తమిరేచి
రమియింప నిదురించ రాకనాటి
బడలిక దీఱనా పగరాని సుఖనిద్రఁ
బవళించి యున్నట్టి భావ మిచటఁ

గీ. దోఁచుచున్నది సంఫుల్ల తోయజాక్షు
మేల్ బళా యింక జాగేమి మేలుకొనవె. చి. 46

సీ. నీబొడ్డుదమ్మిలోనికిఁ జొచ్చి చూచిన
నలువకు నీలోఁతు దెలియకున్న
బహుసహస్రాంగనాగృహముల నిన్నుఁ గన్న
మునిరాజు నీమాయఁ గనకయున్న
నీవిశ్వరూప మెన్నికఁ జేసి పాడఁగన్న
నరుఁడు నీయురువుదా నెఱుఁగకున్న

తన మనఃప్రీతి నిన్ననిశ మారాధించు
వాఁడు భవత్తత్త్వ మరయఁడన్న
గీ. గరువ మేటికి నీమర్మ మెఱుఁగ ననుచుఁ
దెలిసిన మహాత్ములకు నైనఁ దెలియదన్న. చి.

సీ. పురుషాకృతిగ నిన్ను గురుతుబట్టఁగరాదు
స్త్రీమూర్తి వనుచును జెప్పరాదు
పరఁగ నపుంసకభావ మెన్నఁగరాదు
రూపంబు గల్గు టెఱుంగరాదు
గుణవంతుఁడ వటంచు గణుతింపఁగారాదు
మర్యాద దెలియ నేమతికిరాదు
కులజుఁడ వనుచు నిక్కువముఁ జెప్పఁగరాదు
స్థల మెక్కడనొ కాని తెలియరాదు
గీ. వస్తునిర్దేశ మొనరింప వశముగాని
నిన్ను వర్ణింపరాదయా నిశ్చయముగ. చిత్ర.

సీ. నమ్ముదు రేరీతి నారదు నాత్మజా
మానినిఁ జేసిన మాయవానిఁ
దలఁతు రేరీతి నల్దలలదయ్యము నోలి
బొడ్డుదమ్మినిఁగన్న పురుషమణిని
భూషింతు రేరీతి పుష్పబాణవిరోధి
విషయభ్రమితుఁ జేయు వేసగాని
భాషింతు రేరీతి బ్రహ్మాదిమశకప
ర్యంతంబు గలిగిన వింతవాని

గీ. నిన్నెఱంగి యందఱు సన్నుతింతు
రెవ్వరికి నీవు కావలె నెంచిచూడ. చిత్రచిత్ర. 49

సీ. ఎక్కడ నీకన్న దిక్కు లేనట్లని
స్మరియింతు రబ్జగర్భాదిసురలు
మఱియొందు గతిలేనిమాడ్కి మహామును
ల్నీయందె లక్ష్యము ల్నిలుపుకొంద్రు
ఇలఁ దరణోపాయ మెందున లేనట్లు
సజ్జనుల్ నీకథల్ చదువుకొంద్రు
పగతుర మెయ్యెడ బ్రతికెద మన్నట్లు
దునిసిరి నీచేత దనుజు లెల్లఁ

గీ. దత్త్వ మరసిన శుద్ధబుద్ధస్వరూప
మింత యధికార మెన్నటిదేమి చెపుమ. చిత్రచిత్ర. 50

సీ. ఆడించెదవు బొమ్మలాటవాఁడును బోలి
సర్వచరాచరజంతువులను
కనుకట్టు గట్టెదు గారడీఁడునుబోలి
మిథ్యాప్రపంచంబు తథ్యముగను
వేత్వేఱఁ దోఁతువు వేషధారియుఁ బోలి
బహువిధదేవతాభద్రకళలఁ
దెలివిమాన్పుదువు జక్కులవాని చందానఁ
బ్రజల సంపద్రంగ వల్లిఁజేర్చి

గీ. యిట్టివేకద నీవిద్య లెన్నియైన
నింక నేమిటు ఘనుఁడవో యనుఁగరాదు. చిత్ర. 51

సీ. కూరిమి నలతంతె గొట్టు సన్న్యాసితో
ముచ్చటించెదవేమి పుణ్యమూర్తి
సాటిగా వెలిగొండవీటి జంగముచెల్మిఁ
బచరింతు వేనాటిబాంధవుండు
వెలిపాపపాన్పుపై వేడ్కతోఁ బవళింతు
వదియేమి భోగిభోగాంతరంబు
పొరుగిండ్ల కేప్రొద్దుఁ బోరాఁ దలఁచునింతిఁ
బాయ కుండెద వేమి భాగ్యలక్ష్మి
గీ. మంచిసహవాసములు గల్గె నెంచిచూడ
నీకె తగునట్టివారితో నెనరునెఱప. చిత్ర. 52

సీ. అఖిలపోషకుఁడవ న్నాఖ్యమాత్రమెకాని
కర్తవునీవె భోక్తవును నీవె
యక్షరుండవను ప్రఖ్యాతిమాత్రమెకాని
చర్చింప వేఱొండు సాక్షిగలఁడె
సుగుణాబ్ధివనినిన్ను స్తుతియొనర్చుటెకాని
నిర్గుణుం డెవ్వఁడు నీకుమించ
విశ్వాత్ముఁడ వటంచు వినుతించుటయెకాని
చొచ్చి నిన్నెవ్వఁడు చూచినాఁడు
గీ. వినుకరులెగాని నిన్ను నీ విశ్వములను
మొదలెఱుంగుదురే నిజంబునకుఁ బిల్వ. చిత్ర. 53

సీ. ఒకగుణంబున నీవె సకలప్రపంచంబుఁ
గల్పించితి వభూతకల్పనముగ

వేలొక గుణముచే విశ్వవిశ్వప్రాణ
రక్షణం బొనరింతు వక్షయముగ
మతియొండు గుణముచే మండలంబులుగూడఁ
జెరపివేయుదువు నిశ్శేషముగను
నిర్గుణంబుననీవె నిరవకాశంబుగాఁ
బట్టకయుందువు బయలుమెఱసి
గీ గుణ మొకటిగాదు తెలసిన గుణములేదు
చేరి నినుఁ గొల్వరాదు వచింపరాదు. చిత్ర. 54

సీ జీవినిజీవి భక్షింపఁ జేసితి వింతె
కొనిపెట్టినావె చేతనులకెల్లఁ
జేసినంత భుజింపఁ జేసినా వింతెకా
కెప్పుడు వెవ్వరి కిచ్చినావు
కర్మసూత్రంబునఁ గట్టి త్రిప్పెదవుగా
కిచ్చు సొక్కునిఁ బోవ నిచ్చినావె
వేసఁ బ్రకృతిప్రకృతుల వేఱుబెట్టితివిగా
కందఱి కైకమత్యమి డినావె
గీ. తెలిసె నీ రక్షకత్వంబు దేవదేవ
వేఱె గతిలేక విన్ను సేవింపవలసె. చిత్ర. 55

సీ. నీరుపట్టుగనుంట నారాయణుఁడ వండ్రు
నారాయణాఖ్యాధికార మేమి
బలిసి యంతట నీవె గలుగ విష్ణుఁడ వందు
రావిష్ణునామ ప్రభావ మేమి

ముగురు నీవై వెలుంగఁగఁ గేశవుఁడె వంద్రు
కేశవాభిఖ్యాప్రకాశ మేమి
సిరికి మగండవై మెరయ శ్రీపతి వంద్రు
శ్రీపతినామప్రసిద్ధి యేమి

గీ. పెట్టుపేరు లనేకముల్ పుట్టుపేరు
గుఱుతెఱింగిన నీమూల మెఱుఁగవచ్చు. చిత్ర. 56

సీ. వేఁడని చూడక విపినవహ్నిజ్వాలఁ
ద్రావెదో తేనియఁ ద్రావినట్లు
భారమంచనక గోవర్ధనపర్వతం
బెత్తెదో పూబంతి యెత్తినట్లు
విషపుంజమనక వాభీలాజగరజిహ్వఁ
జింపెదో ప్రాబట్టః జింపినట్లు
వెస నసాధ్యుండని వెరవక నరకుని
నరికెదో బార్వేట నరికినట్లు

గీ. భక్తసంరక్షణత్వరా పరవశతను
జేసినావేమొ యూరక సేయఁగలవె. చిత్ర. 57

సీ. వత్సాపహరణ గర్వముమాని యజుఁడు చా
నపరాధి ననుచు సాష్టాంగ మెఁఱఁగ
భవుఁడు బాణున కాజి బాసటయైవచ్చి
భక్తునిఁ బట్టిచ్చి ప్రణుతిఁజేసె
వజ్రిశిలావృష్టి వర్షించి లజ్జించి
తప్పఁజేసితినంచు దండ మిడియె

సమవర్తిభీతి నంజలిఁజేసి యార్తలో
కస్థితు గురుపుత్త్రుఁ గానుకిచ్చె
గీ. క్షోణిఁ బుట్టుకమాలిన గొల్లవాని
నిన్ను నావేల్పు లోడింప నేర రేమి. చిత్ర. 58

సీ. కోనముట్ట హెచ్చుతగ్గుల ప్రాంతసుద్దుల
తాతపుస్తక మొకఁ డాతతాయి
ప్రుచ్చిలి నీటిలోఁ జొచ్చి డాగినవాని
పావనమేమి వెంబడిగఁ బెద్ద
కోరమీనంబవై యారొండుసంద్రము
ల్నిముసంబులో నీది నెమకివాని
డొక్క ప్రక్కలుగాఁగ రిక్కన గరిగోసి
కడలేని నుడువు లెక్కటికి నోట
గీ. మాటవెళ్ళని వానికి మగుడనిచ్చి
యింతపనికిని నవతార మెత్తితీవు. చిత్ర 59

సీ. అబ్ధిపయఃపాత్ర మద్రిరాణ్మంథాన
మహిరాజగుణముదా రమరఁ గూర్చి
యమృతాభిలాష దేవాసురుల్ మథియింప
గిరిమున్గఁ గచ్ఛపాకృతివహించి
నిర్వహించుటగాని సర్వకార్యపులలోఁ
బజ్త్రిభేదముఁ జేసి పక్ష్మపాస
కొల్పి దైత్యులనోరఁ గట్టి యాదిత్యుల
కమృతాన్న మిడితి వాయమరులందుఁ

గీ. బతుపాతివిగావె యభక్తిఁబడిరి
నమ్ముదురె యానిశాటు లెన్నటికినిన్ను   చిత్ర. 60

సీ. ఉక్కునఁ బసిఁడికశి రక్కసుఁ డొకఁడు ప
ల్దిక్కు లోరిచి బొల్లిపక్కి మావు
నెక్కు రౌ తెక్కడఁ జిక్కెడునంచును
యిక్కువ లరయంగఁ గిక్కురించి
నక్కతి విలక్రిందఁ జొక్కఁపు బందివై
కొక్కరింపుమ వాతఁ డక్కడికిని
మొక్కరింపఁగఁ జోరఁ బొక్క లే కటవాని
డొక్క గరుక్కునఁ జెక్కిపట్టి

గీ. నొక్కి పుడమింత నీటిపై కెక్కఁదీయు
మక్కువదనర్ప నది యేమి రక్కరింపు.   చిత్ర. 61

సీ. అయవారు చదివించి నట్లుగాఁ జదువక
మఱికొట్టి తిట్టక వెఱపుఁ గొనక
తనయుఁ డెంతో పరధ్యానంబుగా నున్నఁ
దండ్రి వల్దని చెప్పఁ దగఁడె ధాత్రి
నీకుఁ గోపంబేమి నృహరిరూపంబున
స్తంభంబులోఁ బుట్టి చటుల నేత్ర
దంష్ట్రనఖప్రభ దహనకీలలఁ బోలి
భగ్గురనంగఁ బైఁ బడి హిరణ్య

గీ. కశిపుఁ దునుమాడి ప్రహ్లాదుఁ గరుణ నేలి
తండఱి కసహ్యమయ్యె నిన్నుపు డెకనఁగ.   చిత్ర. 62

సీ. కశ్యపుఁ డదితి నిన్గన్నవారలు గారె
పెంచిరే మరుగుజ్జుబిడ్డవనుచుఁ
గుండినదండంబు గోఁచితో వచ్చిన
కపటవటుండవు నిక్కముగ భూమి
సురుఁడు గాఁడని యాత్మ గురుఁడీయ వలదనఁ
గరుణించి బలిదాత కామితార్థ
మొసఁగంగ నభివృద్ధి నొంది మేలోర్వక
ధర్మంబు నాల్గుపాదముల జరుపు

గీ. నట్టిదాతను దిగఁద్రొక్కి యతని సిరులు
దెచ్చికులగోత్రభేది కీ నిచ్చకంబొ. చిత్ర. 63

సీ. జపతపోనిష్ఠుఁడౌ జమదగ్ని కుపయించి
కరము దారుణవృత్తిఁ గత్తిగట్టి
కినుక రాజద్రోహమునకు శంకింపక
సకలభూపతుల గొంతుకలుగోసి
కార్తవీర్యార్జును కరసహస్రం బొందు
తఱిగంద్రగొడ్డంట నఱికివైచి
వసుధపై రక్తప్రవాహంబు లొనరించి
తజ్జలంబుల బితృతర్పణములు

గీ. జేసి యిల విప్రులకుధారఁ బోసినట్టి
కీర్తియేకాని బ్రాహ్మణ కృత్య మగునె. చిత్ర. 64

సీ. తావచ్ఛేదనటంచు ధైర్యలక్ష్మి మహీజ
వెంటరా నడవికి వెడలినావు

సుగ్రీవుఁ డున్నచో సొమ్ము దానిడె సీత
యీజాడ నతని పొందతికినావు
ముందు జానకిలంక మూర్ఛించి చొచ్చి నిజ
దెచ్చిన రిపుల సాధించినావు
వైదేహి భవదంకవసతిఁ గూర్చున్నచో
భువనసామ్రాజ్యముల్ పొందినావు

గీ. గట్టిగా మైథిలినిఁ జెట్టఁ బట్టినట్టి
పౌరుషము లబ్బె నేనాటి పూరుషుఁడవు. చిత్ర. 65

సీ. ధర్మవిఘాత మిద్ధర నీవొనర్చిన
మూఁడులోకంబులు మ్రోసెనపుడె
జనకుని కూఁతు నిచ్చను బెండ్లియాడంగ,
నరనాథకోటులు నవ్విరపుడె
పుణ్యజనంబులఁ బోరి బాధింపంగ
సురలద్భుతము నొంది చూచిరపుడె
సంతతాశ్రితవిభీషణు రాజుఁ జేయంగ
నల రవీందులు సాక్షి నిలిచిరపుడె

గీ. మంచినడవడి నడిచినా వెంచిచూడఁ
గీర్తిగలమూర్తివే యిట్టి వార్తలరయ. చిత్ర. 66

సీ. సన్ముని నధ్వర సాఫల్యుఁ గావింప
జానకీపరిణయోత్సవము గలిగె
రవినందనునిఁ గిశ రాజ్యాధిపతిఁ జేయ
సేతుబంధనకీర్తిఁ జెందఁగలిగె

బహుదేవతాస్త్రీల బందిగంబులు బాపఁ
జెఱనున్న వైదేహిఁ జెందఁ గలిగె
నలవిభీషణుని లంకాధినాథునిఁ జేయ
నెలమి నయోధ్య నీ వేలఁగలిగె
గీ. నబ్బ నీకుఁ బరోపకారైకఫలము
లంతియేకాక నీచేత నైనదేమి. చిత్ర. 67

సీ. ఒకపినతల్లి మేలోర్వలేకనిచిన
విపినంబులకుఁ బోవు వెట్టిగలఁడె
తండ్రిమృతుండైనఁదనరాజ్య మత్తఱి
నేలరాకుండిన జేల గలఁడె
యనుజుండు వలదన వాలిమాటలు విని
చెడుగిట్టిఁ బట్టఁబో వెడఁగు గలఁడె
పరదేశముననుండి బలవద్విరోధంబు
బలిపించుకొన్న వెంగలియుఁ గలఁడె
గీ. నీవుజేసిన పనులిట్టి నేరుపరివె
జగదుపద్రవమెట్లు పోఁ జఱచినావు. చిత్ర. 68

సీ. నినుఁగోరి కన్నతండ్రిని నీనిమిత్తమై
చింతించి మృతిఁబొందఁ జేసినావు
నినువనిసేవింప ననుజానాఁకటికేమి
యొసఁగ కీవేపండ్లు మెసఁగినావు
నినుఁ గప్పుల్గొల్చి తల్చినకార్య మీడేర్పఁ
బిదపవారలఁ జెట్లఁ బెట్టినావు

నినుఁబాయ కడవికిఁ జనుదేర నిల్లాలి
నొరు పంచఁ గొన్నాళు లుంచినావు
గీ. రాజకళఁజూచి నిన్నొక రాజవనిన
మానుషంబేది యిది యంత మాయగాని  చిత్ర. 69

సీ. కులగురుద్వేషి నెజ్జలుగ వెన్కొనికాచి
నిష్ఠురమంత్రము ల్నేర్చినావు
పూర్వదేవతలు కాపురమున్న పురియందు
వంచించియగ్గిఁ బెట్టించినావు
తాతలతరమునఁ ద్రవ్వించిన పయోధి
పేరుగాఁగొంత పూడ్పించినావు
మోసమా లెఱుఁగక మోహించివచ్చిన
యెలనాగముక్కుఁ గోయించినావు
గీ. బళిగ నీవంటిధార్మికుఁ బ్రస్తుతింపఁ
గొదువ లింకేమి కైవల్య మెదుటవచ్చు.  చిత్ర. 70

సీ. శౌర్య మెక్కించి విశ్వామిత్రుఁ డూరకఁ
దొడరింపఁ దాటకిఁ దునిమినావు
వైదేహి వాక్యనిర్బంధంబుఁ ద్రోయఁలే
కటిమురి మారీచు నఱికినావు
వెనుకంజ వైచిన విడువక పైకిరా
నరుదుగా శిరుతలఁ దరిగినావు
మొఱ్ఱోయనుచు దేవమునులు వారెన్నాళ్లొ
యనుసరింప దశాస్యుఁ దునిమినావు

గీ. కాని గోసంబు గలదె నిక్కముగ నీకు
మనసు మెత్తనివాఁడ వేమనఁగవచ్చు. చిత్ర. 71

సీ. కొంచెపుపని దాసి నించుకదండింపఁ
బగబట్టి యదియెన్ని పాట్లుబెట్టె
బలిమినిఁ బట్టి శూర్పణఖ నాసికఁ గోయ
నదినీకుఁ బిదప నెంత లతఁదెచ్చెఁ
జిన్నతనంబునఁ జెనకి పోఁ దోలిన
మారీచుఁ డొనరించె మాయలెన్ని
నిరపరాధునివాలి నురుశరాహతిఁ గూల్చ
వాని యిల్లాలెంత వగచి తిట్టె

గీ. స్వామివై యేమి యెఱుఁగవు స్వల్పకార్య
కారణంబున నెన్నెన్ని కతలుబుట్టె. చిత్ర. 72

సీ. నీపేరు వినుటకే యోపక చెవిఁగంటఁ
గట్టుకున్నాతనిఁ గావనేమి
కలన నీతోఁ గత్తిఁ గట్టుకపోరాడు
వాని సోదరునిఁ బ్రోవఁగఁ బనేమి
బాధింపఁ డిగు మహాపాతకుం డటు జేరి
నీవాఁడనంటె మన్నింపనేమి
మాయవేసములనీ మర్మమారయుచున్న
విమతదూతలఁ బట్టి విడువనేమి

గీ. పతితశరణాగతావన ప్రకటదీక్ష
లోకముల కబ్బురంబుగ నీకె కలదొ. చిత్ర. 73

సీ. పఱపిన శస్త్రింబె బహుముఖంబుల దైత్య
వాహినీమగ్నము ద్రచ్చి వెడల
ముందుదూసిన బాణమునకన్న సరిమించి
వెనుకమ్ము దైత్యుల విరుగఁ బొడువ
నేసిన మార్గణం బెదురెక్కి యితరాస్త్ర
మడఁచి క్రవ్యాదుల మగుడఁ జేయ
నిగుడించినశరంబె నిర్జరారులఁ ద్రుంచి
తొడిదొడిఁ దనకుఁ దా దొనకుఁ జేరఁ
గీ. దొలఁగి రసురులు కొంతనీ బలిమి దెలసె
ముష్టినీదెంత నీయస్త్రములదె వింత. చిత్ర 74

సీ. అడవిలోఁ దెరువర్ల నడుఁగక తినుచున్న
యాఁడుదాని వధించు టర్హ మగునె
చిక్కినవారికిఁ జేటు లెంతయుఁ జాచు
మొండివాని వధించ ముఖ్య మగునె
యెక్కడెక్కడనైన నేలుక తినుకాకి
కన్ను బోఁ బొడుచుట ఘనగుణంబె
కడు ద్రేటుఁబడి గడ్డి గఱచిన మారీచుఁ
దటిమి బాధించుట నెఱతనంబె
గీ. యెవ్వరేరాజు లొనరించిరిట్టిపనులు
చేసితివి యింక నెద్దని సేయఁగలవు. చిత్ర. 75

సీ. రాజకార్యపరుండు తేజోబలాధికుఁ
డాంజనేయుఁడు భృత్యుఁ డగుటఁజేసి

యమితశౌర్యుఁడు ప్లవంగముఁ లేకుఁ డినజుఁ
డలులేని స్నేహితుఁ డగుటఁజేసి
విమతము రక్షాండు విశ్వాసభరితాత్ముఁ
డల విభీషణుఁ డాప్తుఁ డగుటఁజేసి
సుమనస్కు లమనస్కు లమృతవాక్యంబులఁ
బొసఁగ నాశీర్వదింపుటనుజేసి
గీ. లంక సాధించితివిగాని లావుచేత
నిగ్గరాయల గెలువంగ నీతరంబె. చిత్ర. 76

సీ. నడువఁజాలదని జానకి నెత్తుకొనిముందు
నడచు విరాధుని నఱుకులేమి
చనువున వైదేహి చను బిడ్డవలెనోటఁ
బట్టిన యైంద్రి కన్నొట్టులేమి
సీత సంతోషింపఁ జిత్రవేషముఁ దాల్చి
తిరుగు మారీచుని నరకులేమి
తల్లినివలెఁ దెచ్చి ధరణీజనునశోక
వని నిల్పు రావణుఁ దునుము లేమి
గీ. కోపమిటులేమి వారు మహాపరాధు
లైన ముక్తిప్రసాదానార్హు లగుటయేమి. చిత్ర. 77

సీ. పరరాజ్యకాంక్షలోఁ బట్టకుండెద వైన
సుగ్రీవునగరంబుఁ జూడరాదె
పరధనంబున కాస పడకయుండెదవైన
నాలంకనొకరాయి యంటరాదె

పరఘోషమై నిచ్చఁ బాయకుండెదవైన
నలశూర్పణఖముక్కు నిలుపరాదె
పరదానవులఁ ద్రుంపఁ బంతగించెదవైన
మూల దైత్యులఁ దోలి పుచ్చరాదె
గీ. చేసిన ప్రతిజ్ఞలో నొండు వీసమైనఁ
దప్పబోకుండ నడచిన ధార్మికుఁడవొ. చిత్ర. 78

సీ. నిర్దయాత్ములెకాని నిత్యాగ్నిహోత్రాది
కర్మనైష్ఠికులైన ఘనులుగారె
శుచిశూన్యులేకాని శ్రుత్యాదిపాఠక
ప్రకటవేదార్థ బోధకులుగారె
సత్యహీనులెకాని చంద్రశేఖరపాద
పద్మపూజానంద పరులుగారె
మాయికులేకాని మంత్రప్రయోగోప
సంహారణక్రియాచణులు గారె
గీ. కులము బ్రాహ్మణ్యమగు దైత్యకులము నెట్లు
గూల్చితివి బ్రహ్మహత్యకుఁ గొంకక హహా. చిత్ర. 79

సీ. ఒక్క వ్రేటునఁ గూలునో వాలి బలశాలి
చెట్టుమాటొగ్గి వేసితివిగాని
మొనసి నీల్గునె పక్షిముఖుఁడు తన్నాభికా
మృతకుంభ మగలఁ గొట్టితివిగాని
కుంభకర్ణుఁడు రణక్షోణిలోఁ దీటునే
తీఱని నిద్ర నెదిర్చెఁగాని

చిక్కనే యింద్రజిత్తుక్కన సోదగుం
డశన నిద్రలుమాని గూడఁ జేఁగాని
గీ. యిందటాయంబు లెఱుఁగుదు వంచవలన
మడిసి రసురులు నీచేత మడియువారె. చిత్ర. 80

సీ. మొసలి జెట్టినకస్తి మొప్పబెట్టినహస్తి
రక్కరించితివన్న రంబెమేమి
తులువ పల్వరిలోన వలువ విప్పఁగఁజాన
సిగ్గుఁ గాచితివన్న పగ్గయేమి
బలువు శాపముచేత బండబాటిననాతి
అంకుఁ బాపితి నన్న బింకమేమి
పెద్దమోదినభీతి బెగడివచ్చిన కోఁతి
కిండఁ జేసితివన్న యందమేమి
గీ. భవభయంబున నిన్నెంత బ్రస్తుతింపఁ
గరుణఁ జేపట్టలేని నీ ఘనతయేమి. చిత్ర. 81

సీ. నీచువాసనచేత నీటిలోనుండుట
యెక్కువప్పులను రాయెత్తుకొనుట
కడుపాఁకఁటికిఁ దుంగకాయలు మెక్కుట
యనినోరు దెఱచి వెల్లఱచుచుంట
పిరిగల్లి బిచ్చపు చిప్పఁ జేపట్టుట
చేకత్తి పరరాజు చేతి కిడుట
పట్టుబ్రజకుఁ జెప్పకపాఱిపోవుట
కలుఁద్రావి నినునీవె తెలియకుంట

గీ. మ్రానువై యుంట గుజ్జుపు మనిసివంట
పుడమినాడిక సేయక విడువనిన్ను. చిత్ర. 82

సీ. ఖరు వాజిలోఁ జొచ్చి శరముచ్చి పోనేయ
వెనుకకు లంఘించి వెఱచె ననిరి
యనిఁ బాలునో కోఁతి యని మ్రానిమాటున
నేయ వాలినిఁ బొంచి యేసె ననిరి
గరుడధ్వజుం డన్న గురుతుఁ దెల్పుటకున్న
బలభీతి శస్త్రాళి బద్ధుఁ డనిరి
బలినిఁ జంపఁగ రాని వరమున యాచింప
వృత్తినాతని భిక్షు మెత్తె ననిరి

గీ. యశమదెంతో ప్రయాసలభ్యంబె కాని
యెంతలో వచ్చు నపకీర్తి యెఱుఁగవేమి. చిత్ర 83

సీ. ఘోరకబంధు దీర్ఘోరు దోర్దండముల్
దరిగి వచ్చినమాట తథ్యమేని
పఙ్క్తికంఠాత్మజ ఫణిరాజ బంధమో
చనుఁడవైవచ్చుట సత్యమేని
మైరావణాభేద్య కారాగృహముఁగూల్చి
బ్రదికివచ్చినపల్కు భద్రమేని
మారీచుదుస్తర మాయాభ్రమతఁబాసి
విజయ మొందినసుద్ది నిజమయేని

గీ. కలితరాజోపచార భోగములఁగీర్తి
శాలివై యుందు మెఱయుట సాక్షిజగతి. చిత్ర. 84

సీ. నీశాంతి యంభోధి నిర్భరాంబువులు బా
ణాముఖంబునకుఁ దెచ్చునాఁడె తెలిసె
నీకోప మరిరావణైకానుజన్ము నా
నగరి రాజుఁగఁజేయు నాఁడె తెలిసె
నీకీర్తి కపట దుర్ణీక్షుఁడౌ ధ్వాంక్షుఁడా
నవుతప్పఁ గాచిననాఁడె తెలిసె
నీయభిజ్ఞత యవినిందిత నీతన్వి
నగ్నినిఁ జొరు మన్న యపుడె తెలిసె
గీ. నెంచరాని గుణాఢ్యుఁడ వీవె యనుచుఁ
దెలిసి మ్రొక్కెద నితరవశా,దిక్కు లేక. చిత్ర. 85

సీ. జనకవాక్యమున రాజ్యవిసర్జనమె కాని
యడరు శౌర్య మొకింత విడిచినావె
దీక్షు నాభరణము ల్దివియుమాత్రమె కాని
వర ధనుర్బాణము ల్వదలినావె
వ్రతమని కాంచనాంబరముఁ గట్టవుగాని
బిగువువజ్రాంగిపై విడచినావె
ప్రతినఁబదార్థమే మితర మొల్లవుగాని
యభిమానధనముపై నలిగినావె
గీ. నిఖిల రక్షోవిదారణ నిర్భరైక
వేషధారివి నీ మునివృత్తియేమి. చిత్ర. 86

సీ. వెఱపించఁగలవౌ చేవిలు నీకొసంగి తా
విగతరోషుండైన విప్రవరునిఁ

గట్టించఁ గలవొ సాగరముపై సేతువు
మలలఁ గోఁతులమూక లలరఁబట్టి
ఘనత నీఁ గలవొ యన్ననుగొట్టి తమ్మున
కారాజ్య మాచంద్రతారకముగ
వేంచేయఁ గలవొ విన్వీధిఁ దేరగనున్న
పుష్పకం బెక్కి నీపురికి మరల

గీ. జగతి నిటు సంతతోత్సాహ చరణమునకు
యుక్తి సేయుదు వోహో నీశక్తి దెలిసె. చిత్ర. 87

సీ. నిన్నె దుర్గ్యానరాని నెపమునఁ గోపించి
కోపిత హితు సూతుఁ గొట్టవలెనె
సంబంధినోటఁ గొంచపుమాట రా వాని
కరిపురం బలుకఁ బెకల్పవలెనె
నినుజూచి వేడ్క నొందిన గర్వముగ నెంచి
నిండిపాఱుడు నేరు నిలుపవలెనె
చెలికానివలె నొద్దఁ జేరి యెత్తుకొనంగఁ
గినుకఁ బ్రలంబునిఁ దునుమవలెనె

గీ. ఎంతరోసంబు గలవాఁడ వేమినీవు
తెలివికాఁడవె బలరామ తెలిసె నింద. చిత్ర. 83

సీ. పరపురుషాకృతి గురుతుగాఁ జూడక
త్రిపురపతివ్రతా తిలకములను
విటపయుక్తి భ్రమించి విఫలభ్రమతఁ జేసి
తత్సతీపతుల దుర్దాంతబలుల

హతము సేయించితి వల మహాసటునిచే
రథరథాంగాశ్వ సారథిశరాన
గుణనిషంగాస్త్రము లొక్కరి నట్లుండు నే
సమవర్తి యసురుల సంహరించి

గీ. సాహసుఁడ వైతి నిన్నుంచి శంకరుండు
త్రిపురసంహారుఁ డను వాఖ్యఁ దెచ్చుకొనియె. చిత్ర 89

సీ. సకలవర్ణంబులు సంకరంబులు జేసి
యఖిలధర్మములు శూన్యములు జేసి
భూతలంబును బాప భూయిష్ఠముగఁ జేసి
పరగఁ బ్రపంచంబు భ్రష్టుజేసి
కలివిజృంభించిన కడపటనానీవు
తురగవాహనుఁడవై దోర్వి రాజి
ఖడ్గచంద్రధారఁ గలుషాత్ములవధించి
శిష్టసంరక్షణ సేయుటెల్ల

గీ. ననిశము చరాచరాది జీవావనైక
జాగరూకుఁడవా నీవు జాగు దెలిసె. చిత్ర, 90

సీ. భువనమోహనకృష్ణ మూర్తివి నీవేని
నాలీల లిచ్చట నాడవలదె
బలసముజ్జ్వల కామపాలుఁడ వీవేని
దీపించి యాబల్మిఁ జూపవలదె
నీరనృసింహావతారుఁడవీవేనిఁ
ద త్తేజ మింతైనఁ దాల్పవలదె

సత్యవిక్రమ రామచంద్రుఁడ వీవేని
నాపౌరుష మొకింత జూపవలదె
గీ. యెంచ దేవరదైవమో యీవెకాని
చూపరకు నీదు మహిమను జూపవలదె. చిత్ర. 91

సీ. అలగాపరివాఁడ వనక నిన్నఖిల వే
దాంతమార్గవిహారి వందునేమి
హలముఁ బట్టినవాఁడ వనక నిన్నుబహువిధా
జాండ నిర్వాహుఁడ వందునేమి
యలసార్థివాఁడవం చనక నిన్ను సమస్త
శాస్త్రప్రపూర్ణుఁడ వందునేమి
యడవిద్రిమ్మరివాఁడ వనకని న్నకలలో
కాపన్నివారుఁడ వందునేమి
గీ. పుడమి నీడగు కొంచెపు నడత లెంచ
కభినుతింతునె లోకైకవిభుఁడ వనుచు. చిత్ర. 92

సీ. మామయింటికిఁ బోవ మంచితీర్థముబుట్టె
దతిఁడంత కారువాఁ డతఁడె సుమ్ము
పునుకకంచము తోలుపుట్టంబు గల మిత్రుఁ
డెందునన్నముఁ బెట్టు నేమిగప్పు
మాటమాత్రంబైన మగువ నోరాపదు
కొడుకు పెట్టునె తలగొట్లమారి
యన్నది మేపాండమున్న దిచ్చేదొక్క
తొట్టిగొడ్డదినీకుఁ దోలునేమి

గీ. ఎవ్వరింటికిఁ బోయిన నేమిఫలము
ఉన్నచోనుండి సిరులఁ బెంపొందుమయ్య. చిత్ర 93

సీ. దుర్జనభంజనోద్యుక్త సుదర్శన
ధారివేనీవు యథార్థముగను
శాత్రవభయద నిస్వనపాంచజన్య భూ
షిత కరాంబుజుఁడవే సిద్ధముగను
మత్తారిభేదనాయత్త శామోదకి
నిజకరభరితమే నిశ్చయముగ
ఘోరవిద్విడ్రిక్తధారార్ద్రనందక
సంధానపాణివే సత్యముగను
గీ. సన్నుతామోఘబాణైక శార్ఙ్గచక్ర
శయుఁడవే నమ్మవచ్చునే స్వామినిన్ను. చిత్ర. 94

సీ. ఇల్లురత్నాకరం బెన్నాళ్ళకునుజాలు
జీవనం బొరుల యాచింపవలెనె
యింట మహాలక్ష్మి యెప్పుడుఁ దాండవం
బొనరించు నొకఁడునీ కొసఁగవలెనె
స్థిరతలోలోన నిక్షేపించుధనము నెం
చఁగరాని దొకరిఁ జేఁ జాప వలెనె
పంటపైరులకాఁపు కంటఁ గాయుచునుండు
కోరికఁ బెరసొమ్ముఁ గొనఁగవలెనె
గీ. ధాత్రి నెవ్వరి రక్షింపఁ దలఁచినావొ
కోరువారలచేఁ బూజఁ గొందు వింతె. చిత్ర. 95

సీ. అబ్ధికన్యావివాహమహోత్సవము నాఁడు
జూడలే దిచ్చోటఁ జూడఁ గలిగె
జానకీకళ్యాణసంభ్రమం బానాఁడు
జూడలే దిచ్చోటఁ జూడఁ గలిగె
భూజసుతోద్వాహ భూరివైభవ మంతఁ
జూడలే దిచ్చోటఁ జూడఁగలిగె
రేవతీపరిణయశ్రీవిలాసం బప్డు
చూడలే దిచ్చోటఁ జూడఁ గలిగె
గీ. ననుచు నిట రాజ్యరమఁ బెండ్లియాడనిన్నుఁ
బ్రజలు సేవించి సంతోష భరితులైరి. చిత్ర. 96

సీ. అఖిలలోకస్థాపనాచార్యమణి వయ్యు
నిజభక్తగురునిచే నిలుపుకొన్న
గర్భస్థితానేక కమలజాండుఁడ వయ్యు
నొండుకోవెలను జెల్వొందుచున్న
బహుచరాచరభూత పరిపాలకుఁడ వయ్యు
భక్తార్పితార్థము ల్బట్టుచున్న
హరచతుర్ముఖదేవతాగోచరుఁడ వయ్యు
నెప్పుడు దర్శనం బిచ్చుచున్న
గీ. నిన్ను సేవింప నెవ్వరో పెన్నిధాన
మెదుట నుండంగఁ గనుమూసి యేగువారె. చిత్ర. 97

సీ. కైలాసమేరుసంకాశ నాగాశన
స్కంధంబుపై రథోత్సవముగల్గఁ

నందనమందార సంతానకల్పక
వనముల మృగయోత్సవమ్ము గల్గ
సంగత్పయఃపయోరాశివీచికలపై
వర్తింప డోలోత్సవంబు గల్గ
బహుఫణారత్న శుంభద్భుజంగమభోగ
వసతిఁ బర్యంకోత్సవంబుగల్గఁ
గీ. ఒకకృతోత్సవ మిచ్చుట బ్రాఁతెనీకు
భక్తజనులకు నేత్రోత్సవంబెకాని. చిత్ర. 98

సీ. కోరిక నీను వైకుంఠంబులోని లో
నగరిలో నామూల నవ్యదివ్య
సౌధంబుదాపలి సరసమందార వ
నాంతరామృతసరః ప్రాంతచంద్ర
కాంతోపలోత్పల కల్పితపర్యంక
సకలసౌభాగ్య లక్షణనివాస
లక్ష్మీమనోజ్ఞ విలాస వశీకృత
సంభోగసామ్రాజ్య సంతతాప్తి
గీ. రామమూర్తికి వాంఛేటిగప్రపంచ
మేమిగావలె లీలార్థ మింతెకాని. చిత్ర. 99

సీ. గురుతుగ సద్భక్తకోటి కీనాటికి
విడరాని బహుబుణస్థుఁడవు నీవు
సేవకులెన్నెన్ని త్రోవలఁ జనుచున్న
వదలక యనుసరించెదవునీవు

నిజదాసు లాత్మేచ్ఛ నిలిపి యెచ్చో నిన్నుఁ
గొలఁగ నచ్చోటనే నిలచెదీవు
శ్రితు లంబలియునైనఁ జేఁజూప నదియెంత
యమృతభోగంబుగా నలరెదీవు
జగములన్నియు నీకువశ్యములటంటె
నీవు నిజదాసవశ్యుఁడ వెంత ఘనత. చిత్ర. 100

సీ. వెనుక వేసుకొని యుర్వీనాథకోటులు
సైంధవుఁ గావంగఁ జాలినారె
ధర నేయు తనసుతు శిర మెవ్వఁ డతఁడీల్గ
శాపించి సింధురాజోపినాఁడె
పాటించు నాసర్వ సైన్యంబులని కర్ణు
చేశక్తి నరు నేయఁ జెప్పినారె
పరులచే నొవ్వని పంతంబుగలభీష్ముఁ
డర్జునాస్త్రంబుల కాఁగినాఁడె
గీ. మనుజయత్నంబు బలమెంతమాత్రమీవు
నిజము కరుణించునాతఁడే విజయుఁ డరయ. చిత్ర. 101

సీ. జనిత రంగాపార సంసర ణాబ్ధియే
తటీఁ దరింపఁగలేక యెలుకగలిగఁ
జేపట్టి దరిఁజేర్తు వాపదుద్ధారివీ
వనుచుఁ గుయ్యిడు చున్న నభయదాన
మీకయు పేక్షించె దింతదయాబ్ధివి
యితర కార్య భరంబ దెంతయున్న

శరణాగతులఁ బ్రోచు బిరుదు నీకున్న దే
కరిరాజుఁ బ్రోవ నిందిర రహస్య
గీ. కేళిసంహర్షితాంతరంగికుఁడవయ్యు
రమను జేకొని వేంచేయు రవ్వయేమి. చిత్ర. 102

సీ. ఆగామిసంచితప్రారబ్ధములటుండ
నిజజన్మమందు నే నెల్లవేళ
నఘములే చేసితి నన్నియు న్మత్స్వధా
సద్వృశనిర్హేతుకజాయమాన
కరుణాకటాక్షవీక్షణ మెంచ కెప్పుడో
ప్రసరింపవలెనే నపారదురిత
వారిధిఁ దరియింప వలెఁ గాని గతియితః
పర మెఱుంగను భక్తపాలనాంక
గీ. శేషపర్యంక రాజ్యలక్ష్మీసహాంక
ప్రథననిశ్శంక యదుకులాంబుధిశశాంక, చిత్ర. 103

సీ. ప్రాణులకర్మము ల్పరికింపఁ బదునల్గు
రఁటధర్మదేవత లవిలిఖించి
చిత్రగుప్తులు లెక్క సేయుదురఁట యవి
ధర్మరాజాదుల దండనునిచి
చేసినవారిచేఁ జెప్పించిభటులచే
బాధించి నరకకూపములయందుఁ
ద్రోయింతురఁట యట్టి దుర్గతిఁ దప్పింప
దక్షుఁడ వాపన్న రక్షకుఁడవు
గీ. కలవుకలవని నీపాద కమలములకు

శరణుశరణంటి నభయం బొసంగుమయ్య. చిత్ర 104

సీ. పూర్వ కవీంద్రులు పుణ్య ఫలం బేమి
సాక్షాత్కరించియ స్మత్వరంబు
గాగద్య పద్యముల్ గల్పించు మనినవే
వర మొసంగితి వంద్రు వాంఛ జేసి
నేర్చి నట్లుగ గూర్చి నేటి కవిత్వంబు
నీ కంకితముఁ జేసి నెనరు దోఁపఁ
జేదోయి యొగ్గిన శ్రీపాద రజ మింత
నావిూఁదఁ బాఱనీ వేమిసామి
గీ. కృపకుఁ బాత్రముఁ జేయుము క్షీణభాగ్య
లక్షణాంచిత పాదప ల్లవక రాబ్జ చిత్ర. 105

సీ. కావ్య దోసము లెఱుం గని మత్క విత్వంబు
విద్వన్ను తంబుఁ గావించినావు
బహి రంత రింద్రియ పరిశుద్ధి లేని నా
తలఁపులోపలవచ్చి నిలచినావు
పుణ్యకర్మ మొకింత పూనిసేయనినన్నుఁ
బెద్దలచేత మెప్పించినావు
పురుషప్రయత్నంబు గురుతెఱుంగనినన్ను
భుక్తిగల్గఁగఁ జేసి ప్రోచినావు
గీ. పతితుఁ జేపట్టినావు చేపట్టినావె
యన్యగతిఁబోవనీయకు మార్తరక్ష. చిత్ర. 106

సీ. శబరి యెంగిలిపండ్లు చవిజూచుననుకంప
కుబ్జగంధము పూతఁ గొన్న కరుణ

పాంచాలి కూరసాపడిన దయాగతి
గోపమ్మ యుగ్గుఁ బాల్ గ్రోలు కృపను
మాలికుఁ డొసఁగుతో నూలెఁ దాల్చిన ప్రేమ
ద్విజుని కొంగటుకులు దిన్న కూర్మి
గుహుఁడు పాదములుగ డ్గుటుకుబ్బు నెనరును
నుడుల దాస్యమునకుఁ బొడము ప్రేమ

గీ. శతక మంగీకరింపుము జగతి జనకుఁ
డబ్బ కావ్యశక్తి భాగ్యల నలర నట్లు. చిత్ర. 107

సీ. శతక మొకటిమున సాహార పాడము
లాశ్రయింప వేయని యల్లినాఁడ
గరిమరామాభక్తికల్పద్రుమాయని
యొప్పగా శతకంబుఁ జెప్పినాఁడ
నలరులదండ మీకనఁగ హంసలదీవి
గోపాలశతకంబుఁ గూర్చినాఁడ
యుష్మదంకితముగ నూహించి శతకమే
సంచితంబుగ రచియించినాఁడ

గీ. భవదనుగ్రహ కవితచేఁ బ్రబలువాఁడ
నవనిఁ గాసుల పురుషోత్తమాఖ్యవాఁడఁ
జిత్రచిత్రప్రభావ దాక్షిణ్యభావ
హతవిమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ. 108

## శ్రీమదాంధ్రనాయక శతకము
సంపూర్ణము.

13309